క్లుప్తంగా

బోదకాల వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలి

సిర్పూర్(టి): బోదకాల వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సిర్పూర్(టి) సర్పంచ్ తఫీమా పర్వీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో బోదకాల వ్యాధిగ్రస్తులకు ఉచితంగా బోదకాల వ్యాధి కిట్లు పంపిణీ చేశారు

సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తఫీమా పర్వీన్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రోజ్‌గార్ దివస్ గ్రామసభ నిర్వహించారు. మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, ఈవో కృష్ణమూర్తి, ఏపీవో రామ్మోహన్, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి



పరిశీలిస్తున్న జెడ్పీటీసీ నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని అడ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

గర్భిణులకు ఆరోగ్య కిట్లు అందజేత

గర్భిణులకు పౌష్టికాహారం కోసం రాష్ట్ర ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లు అందజేస్తుందని జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండంలోని అడ గ్రామంలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీల్లో రక్తహీనత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లు అందజేసిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశలు ఉన్నారు.

పోలీస్ పరీక్షల అభ్యర్థులకు న్యాయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

రెబ్బెన: పోలీస్ రిక్రూట్‌మెంట్ కోసం నిర్వహించిన ఈవెంట్స్‌లలో సవరణ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు పురుషోత్తం అన్నారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ మల్లికార్జున్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి చాపిడి శివ పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

చింతలమానెపల్లి: బిజెపి మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి దోని శ్రీశైలం పరిశీలకులుగా వ్యవహరించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా రామగోని తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుల్కరి ఉమామహేష్, ఉపాధ్యక్షులుగా చౌదరి రంగన్న, ఎం. శంకర్, డి.మల్లయ్య, పవన్ పురోహిత్, సోషియల్ మీడియా కన్వీనర్‌గా నాగపురె మోహన్, మహిళా మోర్చా కన్వీనర్‌గా సౌమ్య, వివిధ మోర్చల కన్వీనర్లుగా రవి, రాజన్న, రమేష్‌లను ఎన్నుకున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న హరీష్‌బాబు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలో ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తంరావ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం బీజేపీ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలతో యువత సత్తా చాటాలన్నారు. నాయకులు చపిడె సత్యనారాయణ, జునగరి మధుకర్, భీమయ్య, నాగేష్, వెంకన్న, కిషన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణ కార్యక్రమం ప్రారంభం

చింతలమానెపల్లి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 2లో శుక్రవారం రక్తహీనత నివారణ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రక్తహీనత నివారణ ప్రాజెక్టులో మండలంలోని చింతలమానెపల్లి 2 అంగన్‌వాడీ కేంద్రాన్ని అధికారులు ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్ అలీ, అంగన్‌వాడీ కార్యకర్త శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

ప'రేషన్'..!

- షాపుల ఏర్పాటుకు ప్రతిబంధకంగా నిబంధనలు
- కొత్త పంచాయతీల్లో కానరాని రేషన్‌షాపులు
- సరుకుల కోసం దూరప్రాంతాలకు..
- ఇక్కట్లు పడుతున్న లబ్ధిదారులు



పాశిగాంలో రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

రెబ్బెన: ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల కడుపు నింపుతున్నాయి. అయితే షాపులు సొంతూరులో కాకుండా దూరంగా ఉండటంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లో షాపులు ఏర్పాటు చేయకపోవడంతో లబ్ధిదారులు సమీప గ్రామాలకు వెళ్తున్నారు. కాలినడకన, ప్రైవేటు వాహనాల్లో వెళ్తూ ఇక్కట్లు పడుతున్నారు. పాశిగాం పంచాయతీ పరిధిలోని పాశిగాం, వర్దలగూడ, లక్ష్మీపూర్ పరిధిలోని లక్ష్మీపూర్, గొల్లగూడ గ్రామాలవాసులు సరుకుల కోసం గంగాపూర్‌కు వెళ్తున్నారు. పాశిగాం, వర్దలగూడ గ్రామాల నుంచి గంగాపూర్ 4 కి.మీ దూరం ఉండగా పాశిగాంలో షాపు ఏర్పాటు చేయలేదు. అదే తరహాలో జక్కులపెల్లి పంచాయతీ ప్రజలు కిష్టాపూర్‌లో, కొమురవెల్లి ప్రజలు నారాయణపూర్‌లో, రోళ్లపాడు వాసులు తక్కళ్లపల్లిలో, ఇందిరానగర్ జీపీ ప్రజలు రెబ్బెన షాపుల నుంచి సరుకులు తెచ్చుకుంటున్నారు.

మండలంలో 21 షాపులు

రెబ్బెన మండలంలో గతంలో 12 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తండాలు, గూడెలను జీపీలుగా మార్చడంతో వాటి సంఖ్య 24కు చేరింది. ఉమ్మడి గ్రామ పంచాయతీలు ఉన్న సమయంలో 19 రేషన్‌షాపులు ఉండగా ఇటీవల అధికారులు మరో 3 తాత్కాలిక షాపులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 21 రేషన్ షాపులు కొనసాగుతుండగా వాటి పరిధిలో 9,670 రేషన్ కార్డులు, 29,745 యూనిట్లు ఉన్నాయి.

ప్రతిబంధకంగా నిబంధనలు

కొత్త పంచాయతీలో రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా నిబంధనలు ప్రతిబంధకంగా మారుతున్నాయి. ఒక్కో రేషన్ షాపు నుంచి 4 కి.మీ దూరంలో గ్రామాలు ఉన్నాయని, అక్కడ అన్ని అనుకూలిస్తే తప్ప షాపులు ఏర్పాటు చేసే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు.

సరుకుల కోసం గంగాపూర్‌కు..



పాశిగాం గ్రామం నుంచి పాత పంచాయతీ గంగాపూర్‌కు వెళ్లి ప్రతీ నెల సరుకులు తెచ్చుకుంటున్నాం. 4 కి.మీ దూరం ఉండడంతో బైక్‌లు, ఎడ్ల బండ్లు కట్టుకుని వెళ్లి సరుకులు తెస్తున్నాం. అధికారులు పట్టించుకోవాలి.

– మొర్లె శేఖర్, పాశిగాం

షాపు ఏర్పాటు చేయాలి



పాశిగాం, వర్దలగూడ గ్రామాల ప్రజల కోసం అందుబాటులో ఉండేలా రేషన్‌షాపు స్థానికంగా ఏర్పాటు చేయాలి. ఇప్పటికే ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతిపత్రం అందించాం.

– మొర్లె శ్రీనివాస్, సర్పంచ్, పాశిగాం

షాపుల ఏర్పాటును పరిశీలిస్తాం



కొత్త పంచాయతీల్లో రేషన్‌షాపులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు రాలేదు. కాని షాపు నుంచి గ్రామాలకు మధ్య దూరం ఆధారంగా ఏర్పాటు చేసుకోవచ్చు. తాత్కాలికంగా ఏర్పాటు చేసి ఆపై నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. రేషన్ షాపునకు 3 నుంచి 4 కి.మీ దూరంలో ఉన్న గ్రామాలను పరిశీలిస్తాం.

– మల్లికార్జున్, తహసీల్దార్

ప్రతీ గల్లీలో సీసీ రోడ్లు నిర్మిస్తాం

- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రతీ గల్లీలో సీసీరోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాపువాడ వార్డు నం.6లోని ఆర్‌ఆర్‌వో క్యాంపులో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వ్యవసాయ గోదాం ప్రధాన రహదారికి రూ.42 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గిరీష్ కుమార్, వార్డ్ కౌన్సిలర్ పిర్సింగుల జయచందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, వ్యాపారులు, బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు

బెజ్జూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే పలువురు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బెజ్జూర్ మండలానికి చెందిన భక్తకేశవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 40 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్కీం వర్కర్ల నిరసన



జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తున్న స్కీం వర్కర్లు

కాగజ్‌నగర్‌టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నాయని శుక్రవారం స్కీం వర్కర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి హక్కులను కాలరాయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రమోద్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, స్కీం వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో..

ఆసిఫాబాద్: స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధిహామీ, ఎన్‌హెచ్‌ఎం, ఐకేపీ, వీఏవో, సర్వశిక్ష అభియాన్‌లో పని చేసే ఉద్యోగులు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రామ్మోహన్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వరూప, స్వప్న, పూజ దేవత, కవిత, అమృత, దేవి, శోభ, జమున, లక్ష్మి, వనిత, సరోజ, అర్చన, కల్పన, ఫైమా, జయ, శారద, కవిత, రమాదేవి, బుద్దు, రమేష్, భీమ్‌రావు పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మండల నాయకులు మొర్లె నాగేశ్ అన్నారు. కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీ కార్మికులు ధర్నా చేశారు. తహసీల్దార్ మునావర్ షరీఫ్‌కు వినతి పత్రం అందించారు.

కళాశాలలో మధ్యాహ్న భోజనం

- కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత భోజనం
- దూరప్రాంత విద్యార్థులకు మేలు



కౌటాల జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

కౌటాల: జిల్లాలోని 15 మండలాల్లో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇంటర్ విద్యార్థులు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన ట్రస్ట్ ఆధ్వర్యంలో సిర్పూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న 2500 మందిపైగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు.

ఉదయమే బయలుదేరి కాలేజీకి..

కౌటాల జూనియర్ కళాశాలలో చింతలమానెపల్లి మండలంలోని రణవెల్లి, గంగాపూర్, కోర్సిని, బాబాపూర్, కర్జెల్లీ, కౌటాలలోని తుమ్మిడిహెట్టి, గుండాయిపేట, తదితర దూర గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకుంటారు. ఆయా గ్రామాలు కౌటాలకు దాదాపు 20కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నిత్యం ఉదయం ఏడు గంటలకు బయలుదేరి రాత్రి ఏడుగంటలకు తిరిగి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి విద్యార్థులది. ఉదయమే బయలుదేరుతుండడంతో చాలా మంది విద్యార్థులు కాలేజీలకు లంచ్ బాక్సులు తెచ్చుకోవడం లేదు. దీంతో ఆకలితో అలమటిస్తూనే విద్యార్థులు చదువులు కొనసాగించేవారు. వీరి ఇబ్బందుల దృష్ట్యా కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చదువుమీద దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించినట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేర్కొంటున్నారు. మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన వసతి కల్పించడంతో కళాశాలల్లో ప్రతి యేటా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. భోజన వసతి ఉండడంతో విద్యార్థులకు అదనపు తరగతులు కూడా తీసుకునేందుకు వీలుంటుందని అధ్యాపకులు తెలిపారు.

మెరుగైన ఫలితాలు సాధిస్తాం



వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం. మా అధ్యాపకులు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించడం హర్షణీయం.

– బట్టమేకల నందిని, విద్యార్థిని

ప్రత్యేక తరగతులు



వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మాకు భోజన వసతి కల్పిస్తున్నారు. దీంతో అధ్యాపకులు ప్రత్యేక తరగతులు నిర్వహించి సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

– బి.సురాజ్, విద్యార్థి

అన్నదాతల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

బెజ్జూర్: రైతుల సమస్యలపై కాగజ్‌నగర్ పట్టణంలో ఈనెల 8న రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సాధన సమితి నిర్వాహకులు సోయం చిన్నన్న, కోటా ఆనంద్‌లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాంద్ర బ్రహ్మయ్య, నిరుద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

భీమదేవర జెండా పండుగ ఘనంగా జరుపుకోవాలి

చింతలమానెపల్లి: ఈనెల 8న భీమదేవర జెండా పండుగ ఉత్సవాలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని ఆదివాసీ కొలవార్ (మన్నెవార్) సేవాసంఘం మండల అధ్యక్షుడు బుర్రి నీలయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపాద పూజ



భజన చేస్తున్న భక్తులు

కౌటాల: మండలంలోని గుండాయిపేట గ్రామంలో శుక్రవారం కొండయ్య మహారాజ్ భక్తులు 51వ గురు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో కొండయ్య మహారాజ్ పల్లకిని ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

నిర్మాణ పనుల పరిశీలన

దహెగాం: మండలంలోని కల్వడ, కుంచవెల్లి, చంద్రపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ మండల ఏఈ రామ్మోహన్ పరిశీలించారు. మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ ఆత్మారాం, వైస్ ఎంపీపీ సురేష్ ఉన్నారు.

'కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి'



ధర్నా చేస్తున్న బీజేపీ, ఆదివాసీ సంఘాల నాయకులు

తిర్యాణి: డబుల్ రోడ్డుకు బదులుగా సింగిల్‌రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల కేంద్రంలోని కుమురంభీం చౌరస్తా వద్ద బీజేపీ, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అప్పటి రాష్ట్రమంత్రులు భూమిపూజ చేసినప్పటికీ నేటికీ పనులు పూర్తికాలేదని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. నిబంధనల ప్రకారం డబుల్‌రోడ్డు చేపట్టాలని ఉన్నా కర్నతిగూడ నుంచి మండల కేంద్రం వరకు సింగిల్ రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో -కన్వీనర్ సార రమేశ్‌గౌడ్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు వెడ్మ భగవంత్‌రావు, ఎస్టీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు పెందూర్ ధర్ము, మండల అధ్యక్షుడు పులి వెంకటేశ్, నాయకులు గెడం సుభాష్, కోట్నాక గణపతి, భారిక్‌రావు, ఆత్రం నాగేస్, గేడం సోనేరావు, దౌలత్‌రావు తదితరులు ఉన్నారు.

రోడ్డు క్రాసింగ్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

రెబ్బెన: జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గ్రామాల వద్ద సర్వీస్ రోడ్డు కలిగిన క్రాసింగ్ సౌకర్యం కల్పించాలని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్యలు ఎన్‌హెచ్‌ఏఐ పీడీ రవీందర్ రావును కోరారు. శుక్రవారం రెబ్బెన పంచాయతీ పరిధిలోని పుంజుమేరగూడ, సింగల్‌గూడ, ఇందిరానగర్ పంచాయతీల పరిధిలోని నక్కలగూడ గ్రామాలకు రోడ్డు క్రాసింగ్ (ఓపెన్ మీడియన్) ఇవ్వాలని గ్రామస్తులతో కలిసి పీడీని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్, సుదర్శన్‌గౌడ్, అజయ్‌జైస్వాల్, తిరుపతి, భరద్వాజ్, గణపతి, శివరాం, కాంతారావు పాల్గొన్నారు.

పులికుంటలో సర్వీస్‌రోడ్డు ఏర్పాటు చేయాలి

మండలంలోని జాతీయ రహదారిపై ఉన్న పులికుంట గ్రామంలో ఉన్న సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో కలిసి జెడ్పీటీసీ సంతోష్, ఎంపీపీ సౌందర్యలు ఎన్‌హెచ్‌ఏఐ పీడీని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ బుర్స పోషమల్లు, ఎంపీటీసీ సంఘం శ్రీనివాస్, నాయకులు ఆనంద్, టేకం భీమయ్య, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అందించాలి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్

రెబ్బెన: మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనంగా రూ. 26వేలు అందించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. శుక్రవారం గోలేటిలో మిషన్ భగీరథ కార్మిక సమావేశంలో మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో ప్రజలకు తాగునీరు సరఫరా చేయటంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం రవీందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం, కార్మికులు శ్రీనివాస్, రాకేష్, ఆనంద్, మహేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

యాసంగిపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఈవో

ఆసిఫాబాద్‌రూరల్: యాసంగి పంటకు ఉచితంగా రైతులకు నువ్వులు అందిస్తున్నామని ఏఈవో చిరంజీవి అన్నారు. శుక్రవారం మండలంలోని చిర్రకుంట గ్రామంలో యాసంగి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యాంసగి పంటగా నువ్వులు సాగు చేసుకునే రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి సిబ్బంది ఉచితంగా అందిస్తున్నారని, నువ్వులు సాగు చేసే రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వర్మీ కంపోస్ట్‌తో దిగుబడులు

కౌటాల: వర్మీ కంపోస్ట్ ఎరువును పంటలకు వినియోగిస్తే మంచి దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి పాలకుర్తి రాజేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వర్మీ కంపోస్ట్ ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ ఎరువును మొక్కలకు వినియోగిస్తే ఎదుగుదల ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు బసర్కార్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, ఎంపీడీవో నస్రుల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి

కౌటాల: యాసంగి పంటల సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి పాలకుర్తి రాజేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండాయిపేట గ్రామంలోని రైతువేదిక భవనంలో రైతుల సమావేశం నిర్వహించారు. వ్యవసాయాధికారుల సలహాలు పాటించి పంటలకు పిచికారీ చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ లహంచు, ఏఈవో చౌదరి అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

పత్తికి రూ.15వేలు మద్దతు ధర చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్

ఆసిఫాబాద్: పత్తికి మద్దతు ధర రూ.15 వేలు చెల్లించాలని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు గుల్లపెల్లి ఆనంద్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే సీసీఐ పత్తి కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారను. పార్టీ నాయకులు పెరుగు ఆత్మారాం, సురేశ్‌కుమార్, సాయిరామ్, మహేశ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ సంఘం నాయకులు 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అనంతరం క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎంఈవో సోమయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అబ్దుల్ అజీజ్, సంఘం జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి, జిల్లా కార్యదర్శి హిందూరావ్, సంఘం నాయకులు హేమంత్ షిండే, హరీష్, రాజ్‌కుమార్, రామ్‌మోహన్, అనుష, వంశీ, మహేష్, మునీందర్, అనిత, సౌమ్య, సీఆర్‌పీ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్..

కౌటాల: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఆవరణలో శుక్రవారం పీఆర్టీయూ సంఘం నూతన క్యాలెండర్‌ను ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, సీఐ బుద్దే స్వామి, ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. అలాగే పీఆర్టీయూ టీఎస్ సంఘం నూతన క్యాలెండర్‌ను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీపీ విశ్వనాథ్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు తోట శ్యామ్‌సుందర్, మండల అధ్యక్షుడు రామగిరి సాయికిరణ్, రమేష్, ప్రధాన కార్యదర్శి అశోక్, ఉమేశ్, నాయకులు ఎంఎల్ రాజు, శ్రీలేఖ, సురేఖ, కరుణ, మానస, శైలజా, తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు క్యాలెండర్..

దహెగాం: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం తెలంగాణ మాల మహానాడు నూతన క్యాలెండర్‌ను ఎస్సై సన్నత్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఠాకూర్ నరేష్, సాయికుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.